కర్నూలు | నంద్యాల
వార్త
29 నవంబర్ 2022 మంగళవారం పేజీలు 4

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు పునరంకితము కావాలి : టీజీ



**కర్నూలు, నవంబరు 28,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అబ్యున్నతకు పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితము కావాలని రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కపిలేశ్వ రయ్య, రామస్వామి, రామకృష్ణ, హవిలాన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అబ్యున్నతికి పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను గుర్తు చేస్తూ నగరంలో 2011 వ సంవత్సరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు మన మధ్య ఉన్నాయని తెలిపారు. బీసీల అబ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఎంతో కృషి చేశారని అన్నారు. నగరంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, బాబు జగజ్జివన్ రావు లాంటి ఎందరో దేశ..

2లో

వార్త ప్రభావం..!

## డాక్టర్‌పై సబ్ కలెక్టర్ ఫైర్..

**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త :** పట్టణంలోని 23వ వార్డు శంకర్‌నగర్ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్యుడి గైర్హాజరు గురించి సోమవారం ప్రభాతవార్తలో (ఓ డాక్టరు సారు..ఎప్పుడు వస్తారు..)అనే కథనం ద్వారా వెలుగులోకి వచ్చిన విషయం పాఠకులకు విధితమే. సోమవారం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారుల వద్దకు వార్డు సభ్యులు వార్తలో ప్రచురణ అయిన కథనం గురించి అర్జీ ద్వారా వైద్యుడు హరీష్‌రెడ్డిపై ఫిర్యాదు చేయగా స్పందించిన సబ్ కలెక్టర్ వైద్యుడిపై మండిపడుతూ తక్షణమే డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతిని పిలిపించి ఈ వైద్యుడిపై సమాచారం ఆరాతీసి స్పందనలో వచ్చిన అర్జీని తీసుకుని వెంటనే డిఎంహెచ్ఓ కార్యాలయంకు పంపించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి మంగళవారం ప్రాథమిక చికిత్స కేంద్రం అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లి వైద్యుడి గురించి వివరాలు తెలుసుకుని సమాచారం డిఎంహెచ్ఓ కార్యాలయానికి అందించి వైద్యుడిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవలసిందిగా సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా విచిత్రం ఏమిటంటే ఈ వైద్యుడిపై అంత ఫిర్యాదులు అందుతున్నా..వార్తల ద్వారా కథనాలు వెలుగులోకి వస్తున్నా..సోమవారం రోజు కూడా ఆసుపత్రికి గైర్హాజరు అయ్యారు. ఏ అధికారి చరవాణి ద్వారా సంప్రదిస్తున్నా ఎటువంటి స్పందన లేదు. ఈ వైద్యుడి నుండి బహుశా ఈ వైద్యుడు హరీష్‌రెడ్డి వెనకాల ఎవరో బలమైన వ్యక్తులు లేదా అతీత శక్తులు ఉన్నారేమో..మరి. ఈ వైద్యుడిపై అధికారులు ఎటువంటి శాఖాపరమైన చర్యలు తీసుకుంటారో ప్రజలు,పాఠకులు వేచిచూడాల్సిందే మరి..?





- కోట్లకు పడగలెత్తిన వెంచర్ల వీరుడు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- నిద్రావస్థలో అధికారులు
- కన్వర్షన్ ఫీజుకు రియల్టర్లు ఎగనామం..!
- ఎమ్మిగనూరు అడ్డా..ఆక్రమ వెంచర్ల పుట్ట

# కోట్లు..ప్లాట్లు..!

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:** అంతా మోసం.. మాయ మాటలు, మార్కెట్ మాయజాలతో ఆకర్షణీయమైన లే ఔట్ ఫోటోలతో రియల్ వ్యాపారం బాగా చేయచ్చు అనుకున్నాడు.. అనుమతులు లేకున్నా ఉన్నాయని చెప్పి కొనుగోలుదారులను బురిడీ కొట్టించి ప్లాట్లు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు దాదాపు అనుమతులు లేకుండా ఎమ్మిగనూరు పట్టణంలోనే కాకుండా ఆదోని డివిజన్ పరిధిలో కూడ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకుండా వెంచర్‌లకు శ్రీకారం చుట్టాడు అక్రమ వెంచర్‌ల వీరుడు. రకరకాల పేర్లతో రియల్ దందా మొదలు పెట్టాడు. ఈయనకు తోడు ఇక్కడ నడుస్తున్న అక్రమ రియల్ దందాకు అధికారులు సైతం సహకరిస్తున్నట్లు సమాచారం. అనుమతులు లేకపోయినా రాత్రికి రాత్రే వెంచర్లు వెలుస్తున్నాయి. అమాయ కులను నమ్మించి ప్లాట్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బహిరంగంగా అక్రమ దందా సాగుతోన్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

వివరాలు 2లో

## వీఆర్‌కు తాలుకా సీఐ శేషయ్య

: గంగమ్మ చెరువు గందరగోళమే కారణమా ?
: రామలింగయ్యకు అదనపు బాధ్యతలు

**కర్నూలు, నవంబరు 28, ప్రభాతవార్త :** కర్నూలు తాలుకా సిఐ శేషయ్యను కర్నూలు వేకేన్సీ రిజర్వుకు పంపుతూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మద్య కాలంలో తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలో పలు వివాదాలు రేగాయి. అందులో గంగమ్మ చెరువు వివాదం ప్రధానమైనది. అదే క్రమంలో ఎదురూరులో కోడుమూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం రెండవ విషయం. ఈ రెండు అంశాలు అధికార పార్టీకి చెందిన విషయాలుగా చర్చ జరుగుతోంది . ఆ రెండు అంశాలలో సీఐ శేషయ్య నాయకులకు వ్యతిరేకమయ్యారు. దీంతో ఆ విషయంపై లోలోపల చాలా దుమారం రేగింది. ఆ క్రమంలో ఆయనను వీఆర్‌కు పిలిచినట్లు పోలీసు వర్గాలలో చర్చించుకుంటున్నారు. ఇదే క్రమంలో ప్యాపిలి సీఐగా ఉండి ప్రస్తుతం దిశ పోలీసు స్టేషన్‌లో అటాచ్‌మెంట్‌పై పని చేస్తున్న రామలింగయ్యను తాలుకా పోలీసు స్టేషన్ ఇంచార్జిగా నియమించారు. ఏదిఏమైనా ఈ విషయంలో అధికార పార్టీపై విమర్శలు రేగుతున్నాయి.

## జగనన్న గోరు ముద్ద అమలును తనిఖీ చేయండి

: స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశం

2లో



**కర్నూలు, నవంబర్ 28, ప్రభాతవార్త :** వారానికి ఒక స్కూల్ కు వెళ్ళి జగనన్న గోరు ముద్ద అమలును తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు జిల్లా అధికారులు, తహసిల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరి యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పాఠశాలల్లో జగనన్న గోరు ముద్ద తో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు,బోధనా సిబ్బంది పనితీరునుకూడా పరిశీలించాలని కలెక్టర్ సూచిం చారు.విద్యా శాఖకు సంబంధించి ఎంఈవో లు కూడా పాఠశాలలను తరచుగా తనిఖీ చేయాలని, ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్...

# జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

: పూలే వర్ధంతి సందర్భంగా కర్నూలులో ఘన నివాళి

**కర్నూలు, నవంబర్, 28, ప్రభాతవార్త :** జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, రాష్ట్ర ప్రబుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద వున్న ఆయన విగ్రహానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, రాష్ట్ర ప్రబుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, కర్నూలు పార్లమెంట్ సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసన సబ్యులు హఫీజ్ ఖాన్, కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బివై.రామయ్య, మాజీ ఎంపీ బుట్టా రేణుక తదితరులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రబుత్వ సలహాదారు, కార్మికశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే గారు అణగారిన వర్గాల అబ్యున్నతికి కోసం ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే గట్టిగా నమ్మేవారని తెలిపారు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహించారని, పాఠశాలలో అన్ని వర్గాల వారికి కూడా బోధించేవారని తెలిపారు.. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను ఫూలే విమర్శించేవారని తెలిపారు. 1873 సెప్టెంబరు 24న ఫూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించారాన్నటు .. సామాజిక, తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతీరావ్ ఫులే మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, ముఖ్యంగా అట్టడుగు, బడుగు, బలహీనవర్గాల పట్ల అండగా నిలిచిన వ్యక్తి ఫూలే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జ్యోతిరావు ఫూలే అడుగుజాడలలో నడుస్తూ నవసమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పాలన అందిస్తూ అన్ని వర్గాల అబ్యున్నతికి పాటుపడుతున్నారని చెప్పారు. ప్రతి కుటుంబం అబ్యున్నతి సాధించాలని ఆర్థిక సహాయక కార్యక్రమాలను వివిధ సంక్షేమ పథకాలు ద్వారా అమలు చేస్తున్నారన్నారు. జ్యోతిరావు ఫూలే మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి ఉన్నత సమాజం ఆవిర్భావానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బిసి సంఘం నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, బత్తుల లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రూ. 16.42 కోట్లు 81,294 మంది రైతులకు వడ్డీ రాయితీ..

- పంట నష్టపరిహారం కింద రూ.4.29 కోట్లు లబ్ది

**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తః** జిల్లాలో పంట పెట్టుబడుల కోసం లక్షరూపాయల లోపు రుణం తీసుకొని సంవత్సరం లోపు తిరిగి చెల్లించిన వారికే వడ్డీరాయితీ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైయస్ఆర్ సున్నావడ్డీ పథకాన్ని ప్రారంభించే కార్య క్రమం విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరుతోపాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెట్టుబడి రాయితీ కింద రబీ సీజన్ 2020-21తో పాటు ఖరీప్ సీజన్2021లో రుణాలు తీసుకొని చెల్లించిన అర్హతగల 81,294 మంది రైతులకు రూ.16.2 కోట్ల రూపాయలు బటన్‌నొక్కి ముఖ్యమంత్రి ప్రారంభించారని పేర్కొన్నారు. జిల్లాలోని 5,272 మంది రైతులకు 2,278.89 ఎకరాలకు సంబంధించి రూ.429.02399లను ఇన్‌ఫుట్ సబ్సిడి కింద రైతులకు పంపిణి చేశారు. శ్రీశైలం నియోజక వర్గానికి 1037 మంది రైతులకు రూ.86.09 వేల రూపాయలు, నంద్యాలకు 124 మంది రైతులకు రూ.11.54 వేలు, పాణ్యం నియోజకవర్గనానికి 144 మంది రైతులకు రూ.12.26 వేలు, నందికోట్కూరు నియోజకవర్గానికి 1553 మంది రైతులకు రూ.17.32 వేలు, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి 1059 మంది రైతులకు రూ.11.33 వేలు, బనగానపల్లె నియోజకవర్గానికి 1063 మంది రైతులకు రూ.83.58 వేలు డోన్ నియోజక వర్గానికి 198 మంది రైతులకు రూ.18.47 వేలు జిల్లా కలెక్టరు పంపిణి చేశారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహార్నిశలు పనిచేస్తు వినూత్న పథకాలు ప్రవేశపెట్టి వడ్డిరాయితీ కల్పించిందన్నారు.భారీ వర్షాల వల్ల ఏ సీజన్‌లో పంట నష్టపోయినా అదేసిజన్‌లో రైతులకు నష్టపరిహారం చెల్లించడం గతంలో ఏప్రభుత్వం చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను అదుకోవాలి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 28, ప్రభాతవార్తః** అదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు, మంత్రాలయం, అలూరు, కర్నూలు నియోజకవర్గాల రైతులు పత్తి, మిరప, ఉల్లి వేరుశెగన, వరి, కంది మొదలగు పంటలువేసి రైతులు చాల నష్టపోవడం జరిగిందని వీరిని వెంటనే అదుకోవాలని టిడిపి, తెలుగు రైతు సంఘాల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పశ్చిమ రాయలసీమ ప్రాంత రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అదుకొని నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడి కానీ, ఇన్సురెన్స్‌గాని పంటలకు మంజూరు చేసి కర్నూలు రైతులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలన్నారు. 2022 సంవత్సరం జూన్, జూలైలో వర్షం లేక పంటలు మొత్తం దెబ్బతిన్నాయన్నారు. అదేవిధంగా ఈసంవత్సరం ఖరీఫ్‌లో ముఖ్యంగా వాము శెనగ, పత్తి, జొన్న, వేరుశెనగ, వరి పంటలు దెబ్బతిన్నాయన్నారు. హార్టికల్చర్ పంటలు అయిన అరటి, ఉల్లిగడ్డలు, మామిడి, జామ, బొప్పాయి, మొదలగు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగురైతు నాయకులు, కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోలీస్‌స్పందన ఫిర్యాదులపై.. జిల్లా ఎస్పీ ఫోకస్

- సమస్య పరిష్కారానికి అధికారులతో ఎస్పీ ఫోన్‌లో



**నంద్యాల క్రైం, నవంబరు 28, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కేంద్రమైన జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పోలీస్ స్పందన కార్య క్రమానికివచ్చే ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. సోమవారం జరిగిన పోలీస్ స్పందనకు 93 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి అందాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఫిర్యాదుదారుల సమస్యలను సావధానంగా వింటూ వస్తున్నారు. స్వయంగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలోని ఫిర్యాదుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదేశాలు జారీచేస్తున్నారు. సమస్యలను మళ్లి పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ అదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుల పట్ల గౌరవంగా అహ్వానించాలని సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని ఉంచాలని సూచించారు.ప్రజాసమస్యల పరిష్కార నియంత్రణకు ప్రభుత్వం గట్టిపునాదినిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, ఎస్పీ, ఎస్బి సెల్ డిఎస్పీ రామాంజినాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి.డి.పి.నుండి వై.యస్.ఆర్.సి.పి.లో చేరిక..

**నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోళ్ళబావాపురం గ్రామానికి దాదాపు 100మంది తెలుగుదేశం పార్టీని వీడి వై.యస్.ఆర్.సి.పి.లో చేరారు. సోమవారం స్తానిక పార్టీ కార్యాలయంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సమక్షంలో జంగా వెంకటేష్ ఆధ్వర్యంలో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైకాపాలో చేరుతున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి చెర్కుచెర్ల రఘురామ్య, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి,రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షకూర, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల వుశేనయ్య, బీసీ నాయకులు శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్దుర్తిలో వేలాడుతున్న మెయిన్ లైన్ విద్యుత్‌తీగలు

- నిత్యం ఇదే దారిలో వెళుతున్న స్కూల్ బస్సులు,భారీ వాహనాలు..
- మెయిన్ రోడ్లలో కంచెలు లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల దిమ్మెలు..
- వెల్దుర్తిలో ఇదివరకు ఒక వ్యక్తి,గోమాత,కలుగోట్లలో రైతు విద్యుత్ షాక్‌తో మృతి...
- ఇకనైనా పట్టించుకోవాలని విద్యుత్ అధికారులను వేడుకుంటున్న ప్రజలు...





**వెల్దుర్తి, నవంబర్28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రెడ్డివీధి ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఇదే దారిలో నిత్యం ఉదయం, సాయంకాలం స్కూల్ బస్సులు, భారీ వాహనాలు, పాఠశాలల విద్యార్థులు, రైతులు, కార్మికులు వెళ్తుంటారు. పొరపాటున వేలాడుతున్న విద్యుత్ తీగలు స్కూల్ బస్సులకు తగిలిన, కిందకు పడిన విద్యార్థులు షాక్‌కు గురై ఘోర ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని విద్యార్థుల తల్లితండ్రులు, కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇక పట్టణంలోని డోన్ రోడ్డు నుంచి కర్నూలు రోడ్డు వరకు దారిపొడవున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార మర్ల దిమ్మెలకు కొన్నింటికి కంచెలు లేకపోవడం ఫీజు క్యారియర్లు బయటకు ఉండడం గమనార్హం. కంచెలు లేని కారణంగా తెలిసి తెలియని వయస్సులో చిన్నారులు, కళ్ళు కనపడని వృద్ధులు, నోరులేని మూగజీవాలు ట్రాన్స్‌ఫార మర్ల వైపుకు వెళ్లి పొరపాటున తాకితే ఘోరప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇటీవలె పట్టణంలో పాతబస్టాండ్‌లోని మెయిన్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న కంచె సరిగా లేకపోవడంతో మూగజీవమైన గోమాత(ఆవు) అందులో దూరి ట్రాన్స్‌పార మర్ వద్ద గల తీగలను తాకగా విద్యుత్ షాక్ తగిలి ఆ ఆవు తల భాగంలో గాయమై అక్కడికక్కడే మరణించింది. అదేవిధంగా రామళ్లకోట గ్రామం నంద్యాల రోడ్డులో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఈనెల 12న ట్రాక్టర్ కరెంటు స్తంభానికి ఢీ కొనగా విద్యుత్ తీగ తెగి నంద్యాల వైపుకు వెళ్తున్న బోలెరో వాహనంపై పడింది. క్రిష్ణగిరికి చెందిన వైకాపా నాయకులు తిరుపాలుయాదవ్ దాదాపు 10 మంది కుటుంబసభ్యులతో కలిసి వెళ్తుత ఒడగా విద్యుత్ తీగ తెగి బోలెరో వాహనం మీద పడగా వాహనం లోని వారందరికి విద్యుత్ షాక్ తగిలింది. సబ్‌స్టేషన్‌లో ట్రిప్ కాగా వీరు స్వల్పగాయాలకు గురై ప్రాణాలతో బయటపడ్డారు. గతంలో వెల్దుర్తి హైవేలో గల వైన్‌షాపు వద్ద ఒకరికి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించిన సంఘటన జరిగింది. కలుగోట్ల గ్రామంలో ఒక రైతు విద్యుత్ షాక్‌తో మరణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మండల కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక గ్రామాల పరిస్థితి ఏమిటో జిల్లా విద్యుత్ శాఖ అధికారులకే తెలియాలి. నేటికి మండలంలోని పలు గ్రామాల్లో గల పొలాల్లో విద్యుత్ స్తంభాల మీద నుంచి విద్యుత్ తీగలు కిందకు వేలాడుతు న్నట్లు తెలిసింది. బిల్లుల చెల్లింపులో ఆలస్యం అయితే మీ ఇంటి విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని చెబుతున్న విద్యుత్ అధికారులకు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. విద్యుత్ వినియోగదారులతో అధికారులు సమావేశమై వారికి అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**- విద్యుత్ ఏఇ వివరణః**

వెల్దుర్తి మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని మండల విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని విద్యుత్ స్తంభాలకు మెయిన్ రోడ్‌లో వేలాడుతున్న విద్యుత్‌తీగలు, కంచెలు లేని ట్రాన్స్ ఫార్మర్ల దిమ్మెలపై, గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రభాతవార్త విద్యుత్ ఏఇని వివరణ కోరగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎస్టిమేషన్ వేయించి ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని ఉత్తర్వులు రాగానే పనులు చేయించి విద్యుత్

## డిసెంబర్ 31 నాటికి అన్ని జగనన్న ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు



**కర్నూలు, నవంబర్, 28, ప్రభాతవార్త :** డిసెంబరు 31 నాటికి మండలాల లో మొదలు కాని ఇళ్లు ఉండకుండా కృషి చేయాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు, జాయింట్ కలెక్టర్ తో కలసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కు సంబంధించి రూఫ్ లెవెల్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను రూఫ్ కాస్ట్ లెవెల్ కు, రూఫ్ కాస్ట్ దశలో ఉన్న ఇళ్లను డిసెంబర్ 15, 16 తేదిలలోపు పూర్తి చేయాలన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పూర్తి అయిన వాటికి నీటి మరియు విద్యుత్ సదుపాయం వెంటనే కల్పించేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి అయిన వాటికి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లోగోను కూడా ఏర్పాటు చేయాలన్నారు. డిసెంబర్ చివరి నాటికి మొదులు కాని ఇళ్లు ఉండకూడదని అందుకుగాను హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఓలు కృషి చేయాలన్నారు. ప్రతి రోజు ఎంపిడిఓలు మరియు హౌసింగ్ ఎఈ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పనుల్లో పురోగతి సాధించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా ప్రతినిధులు సూచించిన పనులను నిర్వహిస్తున్న పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. పనులు మొదలైన వాటికి వెంటనే దాని పురోగతిని ఫోటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. పనులకు సంబంధించి నగదు మంజూరు చేయడం జరిగిందని దానికి సంబంధించి బిల్లులు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ద్వారా బిల్లులు సబ్మిట్ చేయాలన్నారు. మన బడి నాడు-నేడుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కాంపౌండ్ మరియు అదనపు తరగతులను నిర్మాణం పూర్తి చేయించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు నిత్యం రెండు స్కూలు తనిఖీ నిర్వహించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎంఎఫ్ కు సంబంధించి అకౌంట్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న పాఠశాలలో పూర్తి చేయించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్సీ సుబ్రమణ్యం జెడ్పీ, సిపిఓ అప్పల కొండ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్ ఎస్.మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ మృతికి బీసీ రాజారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణంలోని గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పనిచేస్తున్న గురుశేఖర్(62)సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పంచమపేటలోని వారి నివాసానికి వెళ్లి గురుశేఖర్ భౌతికకాయం వద్ద పూలమాలవేసి నివాళుల ర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. గురుశేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసా కల్పించారు.

## ఖాతాదారుల సంక్షేమమే బ్యాంకు ధ్యేయం

- అత్యధిక రుణాలు తక్కువ వడ్డీతో సాధ్యం
- ఏపీజిబి బ్యాంకు చైర మ్‌న్ రాకేష్ కశ్యప్

**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని బ్యాంకుల కన్నా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారుల సేవలో ముందుంటుందని అతితక్కువ వడ్డీతో అత్యధికశాతం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు సంసిద్ధత వ్యక్తం చేస్తుందని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల్లో నూతన ప్రాంతీయకార్యాలయాన్ని నూతన భవనంలో ప్రారంభించారు. ఈసందర భ్ంగా ఆయనమాట్లాడుతూ నంద్యాల ప్రాంతీయ కార్యాలయ అధ్వర్యంలో 75 శాఖలతో దాదాపుగా 5.5 లక్షల ఖాతాదారులకు గత పదిసంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తు అన్ని బ్యాంకుల కన్నా అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఖాతాదారులకు అతిత్వరగా రుణాలు మంజూరు కోసం సరళ రుణ కేంద్రాన్ని రిజినల్ మేనేజర్ పిఎస్ నవీన్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు వివిధ సదుపాయాల కోసం 11 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ రిటైల్ రుణ మహోత్సకార్యక్రమం డిసెంబరు 31 వరకు కొనసాగుతుందన్నారు. రుణ మహోత్సవంలో గృహ, వాహన, వ్యక్తిగత, విద్య, అస్తితనఖా రుణాలు అతితక్కువ వడ్డీతో ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా ఈ రుణ కేంద్రం ద్వారా మంజూరు చేయడం జరుగుతుంది. ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ సౌకర్యం కలిప్తామన్నారు. ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ తౌర్వియానాయక్, సీనియర్ మేనేజర్లు వంశీకృష్ణ, సరళ రుణ కేంద్ర మేనేజరు రమేష్‌బాబు, నంద్యాల టౌన్ బ్రాంచి మేనేజర్లు పొన్నపాటి రాజేష్‌తో పాటు వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ నేతలు హద్దు, అదుపు లేకుండా మాట్లాడితే ఊరుకోం

- గూండా, రౌడీ రాజకీయాలు చెల్లవ్ - మా పార్టీ అధినేతపై విమర్శలు చేస్తే ఖబడ్దార్
- టీడీపీ నేతలు భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్పలు



**ఆదోనిలీగల్, నవంబర్28, ప్రభాతవార్త ;** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, అతని కుమారుడు నారా లోకేష్‌లపై వైసీపీ నేతలు హద్దు, అదుపు లేకుండా గూండాలు మాదిగా మా పెద్దాయన వైఎస్ హయాంలో ఉంటే చంపేయడానికి టార్గెట్ ఉండేదని ఇష్టారాజ్యంగా మాట్లాడడం తగదని ఆదోని టీడీపీ నేతలు మదిరె సూరంభాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్పలు ఖండించారు. సోమవారం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు నోరుందని తమ నేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లపై హత్యాయత్నం టార్గెట్ చేసే వాళ్లమని మాట్లాడడం తప్పు, సిగ్గు చేటన్నారు. వైసీపీ నేతలు రౌడీ గూండా రాజకీయాలు తప్పా రాష్ట్ర ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు. నోరు, నాలుకలను అదుపులో ఉంచుకుని మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఫకృద్దీన్, రామస్వామి, యువ నాయకులు సూరం శరణ్‌రెడ్డి, సుధాకర్, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

**ఆదోనిలీగల్, నవంబర్28, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ఆర్ట్స్ కళాశాల 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జగదీష్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనజర్ నాగరాజు పాల్గొని రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే రక్తదానం చేసిన వారికి యాపిల్, గ్లూకోజ్ అందించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా తమ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రతిఒక్కరు ఆపదలో ఉన్నవారికి ప్రమాదంలో గాయపడిన వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఆస్పత్రి సిబ్బంది భాస్కర్, అస్లాం, వెంకటేష్, మధుసూదన్, ఎన్ఎస్ఎఫ్ అధికారులు జొనాథన్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, నవంబర్28, ప్రభాతవార్త:** బడుగు వర్గాల ఆశాజ్యోతిగా జ్యోతిరావు పూలేను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభివర్ణించారు. సోమవారం జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే స్వగృహం వద్ద వైసీపీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కులవివక్ష, అంటరానితనం పై పోరాటం చేసి బడుగు వర్గాల కోసం, మహిళల విముక్తి కోసం ఎంతో కృషిచేసినట్లు ఆయన తెలిపారు. దేశంలో మొట్టమొదటి సామాజిక ఉద్యమకారుడు, గొప్ప సంఘసంస్కర్తగా ఆయనను ఎమ్మెల్యే అభివర్ణించారు. ఆనాడు పూలే సమాజ మార్పు కోసం ఉద్యమాలు నిర్వహించినందునే నేటి సమాజంలో బడుగు వర్గాల వారికి సముచిత స్థానం లభించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, గౌండా నాగరాజు, కుమ్మరి సురేష్, వెంకటసుబ్బయ్య, అనిల్, సుబ్బరాయుడు గౌడ్, సుబ్బయ్య, నాగేష్, కార్తీక్, మహేష్, దేవుడు, కృష్ణ, రజక సంఘం సుబ్బరాయుడు, బాలరాజు, నాగేంద్ర, తిరుపాల్ గౌడ్, గోరేసా, రహిమాన్, ఎవరెస్ట్ బాబు, జమ్మయ్య, హైదర్, పుల్లన్న, దస్తగిరి, పలువురు బడుగు వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**బనగానపల్లె, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని రవ్వలకొండ మీద రూ.1.53కోట్లతో నిర్మించతలపెట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. 2.50లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బనగానపల్లె పట్టణంలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా అందరికి సరిపడా నీటిని సరఫరా చేసేందుకు పెద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణం అవసరం ఏర్పడినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రవ్వలకొండ మీద ఇప్పుడు 2.50లక్షల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బనగానపల్లె పట్టణంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుండి జీఎం టాకీస్ వరకు రూ.8కోట్ల వ్యవయంతో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ పనులు ప్రస్తుతం పెట్రోల్‌బంకు సెంటర్ వరకు మొదటి దశ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రూ.24కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నదని ఆయన తెలిపారు. ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రధాన రహదారులన్ని కుచించుకుపోవడంతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. పట్టణంలో వివిధ అభివృద్ధి చేపట్టాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, ఎంపిటిసి సభ్యులు పోలూరు వెంకటసుబ్బయ్య, వార్డుమెంబర్లు కుమ్మరి సురేష్, ప్రసాద్, ఎంపిడివో శివరామయ్య, రూరల్ వాటర్ స్కీమ్ డీఈ ఉమాకాంత్‌రెడ్డి, ఏఈ సాయికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖలీల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు..ప్లాట్లు..!

**(మొదటి పేజీ తరువాయి)** వ్యవసాయ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి రియల్టర్లు భారీ ఎత్తున లక్షల్లో గండి కొడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణ శివారు హైకోండ సమీపంలోగల పంట భూమి, గుడికల్ ప్రధాన రహదారి, ఇలా వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ భూములను కాస్త ప్లాట్లుగా విభజించి కోట్ల రూపాయలు ఆర్జించాలని రియల్టర్లు అందమైన బ్రోచర్లతో మ్యాప్‌ను తయారు చేసి విక్రయించేందుకు సిద్దం చేశారు. ప్రభుత్వానికి ఏలాంటి ఆదాయ పన్ను చెల్లించకుండా ఇష్టారాజ్యంగా వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అంటగడుతున్నట్లు సమాచారం. ఇలా దాదాపు రియల్టర్ల విక్రయించే ప్లాట్లను కొనుగోలు చేసి మోసపోయిన సంఘటనలు కూడ చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆక్రమ వెంచర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు చర్చించుకు ఒటున్నారు. రోడ్డు పక్కనే ఉన్న పంట భూములను ప్లాట్లుగా విభజించి కోట్లల్లో క్రయ, విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల రియల్టర్లతో కుమ్మకైయ్యారనే పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం అధికారులు స్పందించి ఆక్రమ వెంచర్లపై కఠిన వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయ పన్ను చెల్లించి ప్లాట్లు విక్రయాలు చేయాలని నిబంధనలు కఠినతరం చేయడంతో రియల్టర్ల ఆశలు ఆడియాశలుగా మారాయని చెప్పవచ్చు. దీంతో రియల్టర్లు అధికారుల కళ్లు కప్పి ప్లాట్లు విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కన్వర్షన్ ఫీజుకు రియల్టర్లు ఎగనామం.!**

**(మొదటి పేజీ తరువాయి)** పచ్చని పొలాలను నాశనం చేసి రియల్ పంట పండించేందుకు కొంతమంది రియల్టర్లు రైతులకు కోట్ల కట్టలను ఆశచూపుతూ వ్యవసాయ భూములను కొనుగోలు చేస్తున్నారు. కొంటే కొన్నారు గానీ వ్యవసాయభూమిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నందున నిబంధనల ప్రకారం దానిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలి. ఇందుకు గాను మార్కెట్ విలువపై ఐదు శాతం కన్వర్షన్ ఫీజును సంబంధిత శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎమ్మిగనూరు ప్రాంతంలోని రియల్టర్లు ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి కన్వర్షన్ ఫీజుకు ఎగనామం పెడుతున్నారు. రైతు వద్ద భూమిని కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్‌ను వ్రాయించుకుంటున్నారే తప్ప రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు. ఈ చర్య వల్ల రిజిస్ట్రేషన్ శాఖకు మార్కెట్ విలువ ఆదారంగా అందాల్సిన 12నుండి 14 శాతం స్టాంప్ డ్యూటీకి కూడ పంగనామం పెడుతున్నారు. ఈభూముల్లో ప్లాట్లు కొన్న వారికి సదరు రైతు నుండే రిజిస్ట్రేషన్ చేయిస్తూ అటు కన్వర్షన్ ఛార్జీలు, ఇటు స్టాంప్ డ్యూటీ నుండి రియల్టర్లు తప్పించుకుంటూ భారీ ఎత్తున లాభాలను ఆర్జిస్తున్నారు. రియల్టర్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వ్యవసాయ భూముల్లో వెలసిన అక్రమ వెంచర్ల భరతం పడతారా.? లేదా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, రియల్టర్లు ఇచ్చే అమ్యామ్యాలకు ఆశపడి ప్రభుత్వ ఆదేశాలను భేఖాతర్ చేస్తారా.? అన్నది వేచి చూడాల్సిందే మరి అంటున్నారు ప్రజలు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు పునరంకితము కావాలి : టీజీ వెంకటేష్

**(మొదటి పేజీ తరువాయి)** నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశామని వివరించారు. దేశానికి ఎంతో సేవ చేసిన జాతీయ నాయకులకు చరిత్రలు ప్రస్తుతం పుస్తకాల్లో కనిపించడం లేదని ఇలా విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలు వారి సేవలను తెలుసుకునే అవకాశం ఉందని చెప్పారు. దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అంత సులువు కాదని, దానికి ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయని, అయినా వారి సేవలను గుర్తు చేసే విధంగా నగరంలో దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేశామని వివరించారు .దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారి పేరుతో సర్కిళ్లను కూడా డెవలప్ చేశామని అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో పార్లమెంటులో ఉన్న తరహాలో మహాత్మా గాంధీ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు .ప్రతి ఒక్కరూ దేశ నాయకుల సేవలను స్మరించుకొని వారి ఆశయ సాధనకు ముందుకు సాగాలని కోరారు .మహాత్మ జ్యోతిరావు పూలే. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగారని ,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాన్ని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు.

## జగనన్న గోరు ముద్ద అమలును తనిఖీ చేయండి

**(మొదటి పేజీ తరువాయి)** డీఈవో రంగారెడ్డి ని ఆదేశించారు. చాలా మండలాల్లో సచివాలయాల్లో దరఖాస్తు తీసుకోవాలా వద్దా అనేది వీఆర్వో నిర్ణయం మీదనే ఆధార పడి ఉంటుందనే ఫిర్యాదులు వస్తున్నాయని, తహసీల్దార్లు ఈ అంశంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫిర్యాదులు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించేలా ఎంపిడిఓ లు శ్రద్ధ తీసుకోవాలన్నారు.. సచివాలయాల ద్వారా సేవలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..జిల్లా అధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.. రీ ఓపన్ అయిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి తో సమావేశం అయి వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు....స్పందన అర్జీలను గడువు లోపు నాణ్యత తో పరిష్కరించాలని సూచించారు..మ్యారేజ్ సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా గడువులోపు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కన్సిస్టెంట్ రిథమ్స్ కింద సచివాలయ సిబ్బంది ఇంకా 321పాఠశాలలను తనిఖీ చేయలేదని, పూర్తి స్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు..

## ఆర్టీఓ కార్యాలయం కోసం అద్దె భవనం ఉంటే తెలియజేయండి

**ఆదోనిటౌన్, నవంబర్28, ప్రభాతవార్త ;** పట్టణంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఆర్టీఓ కార్యాలయం మాధవరం రోడ్డులో అద్దె భవనంలో నడుస్తోందని, దీనిని వేరే కొత్త అద్దె భవనంలోకి మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా అద్దె భవనం ఉంటే తమకు తెలియజేయాలని ఆర్టీఓ శివారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో మడు వేల నుంచి నాలుగు వేల చదరపు అడుగుల ఖాళీ స్థలం, కనీసం 20 అడుగుల విస్తీర్ణం గల రోడ్డు ఉన్న భవనంలోకి మార్పు చేయాలని, ప్రభుత్వం జీవోనం. 37 కింద జారీ చేసిందన్నారు. పై తెలపబడిన నియమాలతో పట్టణంలో కనీసం ఐదు సంవత్సరాల్లో గల అద్దె భవనాన్ని కలిగి ఉన్న సొంత ఇంటి యజమానులు ఎవరైనా ఉంటే ఆర్టీఓ కార్యాలయానికి అద్దెకు ఇవ్వడానికి ముందుకు రావాలన్నారు. ఈనెల 5వ తేదీలోపు ఆసక్తి గల వారు మున్సిపాలిటీ ధ్రువీకరించిన భవనం యొక్క కొలతల మ్యాపు, చిరునామా వివరాలతో తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## రసవత్తరంగా పాలకవర్గ సమావేశం

- తీర్మాణంలో పనులు త్వరగా చేపట్టండి : వార్డు సభ్యులు

**మద్దికెర, నవంబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ బండారు సుహాసిని అధ్యక్షతన పాలకవర్గ సమావేశం రసవత్తరంగా జరిగింది. వివరాల్లోకి వెళితే గత సమావేశంలో పాలకవర్గం అనేక తీర్మాణాలు చేసినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని వార్డు సభ్యులు వాపోయారు. అయితే ఈ సమావేశానికి వార్డుమెంబర్స్ ప్రజాప్రతినిధులుగా గెలిచిన వారు కాకుండ వాళ్ల భర్తలు రావడం విశేషం. మొదటగా గ్రామ సచివాలయాల్లో వివిధ సేవల గురించి మరియు రాబోతున్న సర్వీసుల గురించి పంచాయతీ సెక్రటరీ శ్రీహరి వివరించడం జరిగింది. తదనంతరం కొన్ని సమస్యలపై సభ్యులు లేవనెత్తారు. అందులో కొన్ని పత్రికల్లో వర్కింగ్ కమిటీ మెంబర్ అని రావడం జరిగింది ఎవరు ఆయనను నియమించారు. అదేవిధంగా గ్రామంలో ఈశ్రమకార్డులు, వాలంటరీలు సరిగా చేయలేదని మరణాలు సంభవించినప్పటికీ ఆర్థిక సహాయం పొందలేక నిరాశ్రయులు అవుతున్నారన్నారు. తీర్మాణాల రిజిస్టర్‌లో ఖాళీ స్థలం ఎందుకు ఉంచడం జరిగిందని పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఒక వర్గం వారికే పనులు అవుతున్నాయని అధికారులను ప్రశ్నించారు. అధికారి మాట్లాడుతూ అలాంటివి జరగడం లేదని గతంలో జరిగిన తీర్మాణాలకు బడ్జెట్ లేకపోవడం వల్ల పనులు పూర్తి కాలేకపోయాయన్నారు. ప్రస్తుతం ఆ పనులు పూర్తి చేసిన తర్వాతే మిగతా పనులు చేయబడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో రెండు సచివాలయాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ప్రస్తుతం వర్కింగ్ కమిటీ సభ్యుడిని ఎవరు ఎన్నుకోలేదని గతంలో ఉన్న వారు పత్రికలో ఆ విధంగా రాయించుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో అందరికి ఈ శ్రమ కార్డులు చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రిజిస్టర్‌లో ఎక్కడ ఖాళీ స్థలం వదలలేదని సభ్యులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సలహాదారులు బండారు ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి డి శ్రీనివాసులు, ముష్టరు రామాంజనేయులు, వార్డు సభ్యులు లక్ష్మినారాయణ, కవిరెడ్డి, కృష్ణ, బాలచంద్ర, రవితో పాటు ఎంపిటిసి సభ్యులు, గ్రామ సచివాలయ సెక్రటరీలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై అధికారుల నిరాశక్తతపై కలెక్టరు అగ్రహాం



**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తః** స్పందన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారంచూపించి పరిష్కారం చూపించాలని స్పందన పోర్టల్‌లో క్షేత్రస్థాయి పోటోలను అప్లోడ్ చేయడంలో అధికారులు నిరాశక్తత చూపుతున్నారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అగ్రహాం వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్య క్రమంలో నూతనంగా నియమితులైన జాయింట్ కలెక్టరు టి నిశాంతి, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్యతో కలిసి ఫిర్యాదు దారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా సత్వరంగా గడువులోగ పరిష్కరించాలని అధికారులను అదేశించారు. పెండింగ్‌లో ఉన్న రీఒపెన్ ధరఖాస్తులు విత్ఇన్ఎస్ఎల్ఎలో 1047, బియాండ్ఎస్ఎల్ఎలో 2 దరఖాస్తులున్నాయన్నారు. ప్రతిదరఖాస్తుకు ప్రాపర్ ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని అదేశించారు. కోర్టుకు సంబంధించిన కంటెంప్ట్ కేసులకు కౌంటర్ ఫైల్ చేయడంతో పాటు మధ్యతర తుది ఉత్తర్వులను వెంటనే అమలుచేయాలని సంబంధిత అర్డీఓలను, తహాశీల్దార్‌లను అన్నిశాఖల అధికారులను అదేశించారు. ప్రజాసమస్యలో కొన్ని పరష్కారాలు నంద్యాల మండలం పోలూరు వాసి శివలక్ష్మీ తనభర్త షెక్ మహమ్మద్‌ను పోలీసులు పిడియాక్టు కింద కేసు నమోదుచేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించారని నా భర్త చూడడానికి దరఖాస్తు చేసుకున్నానని అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు. బండిఆత్మకూరు మండలం పరమటూరు గ్రామ శివారులలో 34 సెంట్ల పట్టా పొలాని పాసుపుస్తకం ఉందని తన పొలంలో రస్తా వేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని నివాసి వెంకటేశ్వర్లు కలెక్టరుకు మొరపెట్టుకున్నారు. బేతంచెర్ల మండల నివాసి సుదర్శనం తాను పేదవాడినని తప్పెట కొట్టుకుంటు జీవనం సాగిస్తున్నానని తప్పెట ఇప్పించాలని కోరారు. పాణ్యం మండలం అశ్రమ పాఠశాలలో 315 మంది విద్యార్థులున్నారని పోస్టులు ఖాలీగా ఉన్నాయని వాటిని నియమించాలని కలెక్టరును సిబ్బంది కోరారు. కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యలపై కలెక్టరుకు విన్నవించుకున్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైద్యసిబ్బంది



**కర్నూలు, నవంబర్, 28, ప్రభాతవార్త :** జిల్లా పర్యటనకు వచ్చిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి వైఎస్సార్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కరుణానిధి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాల్లో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సర్వీస్‌లను రెగ్యులర్ చేయాలని, 143 జీవోలు పీహెచ్‌సీ సిబ్బంది 12 మంది కాకుండా 14 మందికి పెంచాలని ఎంపీహెచ్ఎస్‌లో పోస్టు కచ్చితంగా ఉండేలా చూడాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యదర్శి యేసేపు, సహాయ కార్యదర్శి ప్రసన్నశాస్త్రి, కోశాధికారి ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం మండలంలో హాస్టల్ ఏర్పాటు చేయాలని సబ్‌కలెక్టర్‌కు వినతి



**కౌతాళం, నవంబర్28, ప్రభాతవార్త ;** కౌతాళం మండలంలో హాస్టల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు ఆదోని సోమవారం జరిగిన స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు అర్జీ అందజేశారు. ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ మహేష్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 10 హైస్కూళ్లు ఉన్నా కూడా పై చదువులకు కౌతాళం మండలానికి రావాల్సి ఉందన్నారు. మండలంలో ఒక హాస్టల్ లేకపోవడం విద్యార్థులు చేసుకున్న పాపమని వాపోయారు. కావునా వెంటనే హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌ని అడిగి మండంలో ఉన్న పరిస్థితులను గురించి తెలుసుకుని హాస్టల్‌ను తొందరలోనే ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచాచరు. ఈ కార్యక్రమంలో మహేష్, మహ్మద్ పాల్గొన్నారు.

## మోటారు లేకుండానే ఉబికి వస్తున్న నీరు

**దేవనకొండ, నవంబరు 28, ప్రభాతవార్త :** మోటారు లేకుండానే రైతు పొలంలో వేసిన బోరు నుండి నీరు పైకి ఉబికి వస్తున్న సంఘటన దేవనకొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే దేవనకొండ గ్రామానికి చెందిన రైతు ఇబ్రహీం ఖలీలుల్లా అనే రైతుకు కుంకనూరు రెవెన్యూలోని 719సర్వేనంబర్‌లో తనకున్న మూడు ఎకరాల పొలంలో 380 అడుగుల్లో బోరు వేయగా పుష్కలంగా నీరు పడడం జరిగింది. తీరా మరుసటి రోజు రైతు పొలానికి వెళ్లి చూసేసరికి కేసింగ్ పైపు నుండి దాదాపు అర ఇంచు మేర నీరు రావడం చూసి ఆశ్చర్యపోయాడు. ఈ సంఘటనను ప్రభాతవార్తకు అగుపించగా రైతు ఇబ్రహీం ఖలీలుల్లాతో మాట్లాడగా భగవంతుని మహిమతోనే ఇలా జరిగిందని తెలిపారు. జిల్లాలో కూడా ఎంతోమంది రైతులు బోరు వేసినప్పటికీ మోటారు సహాయంతోనే నీరు బయటకు రావడం చూశారే తప్ప నేరుగా ఎలాంటి మోటారు లేకుండానే కేసింగ్ పైపు నుండి నీరు రావడంతో ఎన్నడూ చూడలేదని చుట్టుపక్కల రైతులు వాపోయారు.



# బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే



జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ద ృశ్యం

**జూపాడుబంగ్లా, నవంబర్ 28, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే అని తహాశీల్ధార్ పుల్లయ్య యాదవ్ అన్నారు. జూపాడుబంగ్లాలోని తహాశీల్ధార్ కార్యాలయంలో సోమవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్ధార్ పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని అత్యంత వెనుకబడిన ప్రాంతంలో జన్మించి అగ్రవర్ణాల ఆదిపత్య పోరును ఎదుర్కొని వెనుకబడిన జాతులకు అండగా ఉండి పోరాడి జైలు శిక్ష అనుభవించారన్నారు. ఒక బ్రాహ్మణ మిత్రుని వివాహానికి వెళ్లి అత్యంత అవమానానికి గురైయారన్నారు. ఆనాటి నుండి దళితుల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మాట్లాడుతూ మణిమంజరి మాట్లాడుతూ బడుగు, బలహీన, పీడిత వర్గాలను బహుజనులుగా సంఘటితం చేసిన సామాజిక న్యాయదార్శనికుడు, విప్లవమూర్తి పూలే అని అన్నారు. అక్షరాస్యత ప్రాదాన్యాన్ని గుర్తించి నిమ్నజాతులకు చదువు చెప్పించిన తొలి విద్యావేత్త ఆయనే అని పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్ధార్ చంద్రశేఖర్, సూపరిన్‌డెంట్ జ్యోతి, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగన్న, ఏఎస్ఓ హనుమంతు, పిఆర్ ఏఈ బషీర్, విఆర్ఓలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యువనేత ఎస్‌కె గిరి

**హొళగుంద,నవంబరు 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆద్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత ఎస్‌కె గిరి మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అనగారిణ వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురువు జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలకు విద్య లేకపోతే అప్పట్లో తన భార్య సావిత్రిభాయ్ పూలేకి మొదటి విద్యాభ్యాసం నేర్పించి ఆ తర్వాత సావిత్రిభాయ్ పూలే నుంచి మహిళలకు విద్యను అందించిన గొప్ప మహానీయుడు పూలే అని ఆయన ఆశయాలను ముందుకె తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి ప్రహ్లాద్,సచివాలయ సిబ్బంది కుషానాయక్,రాజునాయక్,రాజేశ్వరి, నాయకులు ఈరన్న,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



పూలేకు నివాళీలు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం పూలే వర్ధంతిని పురష్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా నియోజకవర్గం టి.డి.పి.అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతు మాహాత్మజ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త అని సామాజిక ఉద్యమ పితామహాడు అని సమాజంలో జరుగుతున్నటువంటి మూడచారాలకు వ్యతిరేకంగా బడుగుబలహీన వర్గాలకు విద్య అంధించాలని, అంటరానితనానికి వ్యతిరేకంగా మహిళలకు సమాన హాక్కుల కోసం పోరు సలిపినటువంటి మహానాయకుడని, సమాజంలో మహిళలకు విద్య అవకాశాన్ని కల్పించిన ఆది గురువులని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకిల్ అహామ్మద్, ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజన్న తదితరులు పాల్గొన్నారు.




జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ద ృశ్యం

**– సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి**

**పత్తికొండ,నవంబరు 28,ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేస్తామని సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సేవాదళ్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవాదల్ ఆద్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు 7వ విడత పంపిణీలో భాగంగా 17మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మురళీధర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. స్త్రీ అక్షరాస్యత,కుల నిర్మూలన మూఢవిశ్వాసాలను పారద్రోలేందుకు ఎంతగానో పాటుపడ్డారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాదళ్ అందచేసిన కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో మహిళలు రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ బోడా సావిత్రి,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి నేత చంద్రపల్లె ఆచారి అరెస్ట్

- ఫిర్యాదుదారురాలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు
- తనను లోబర్చుకుని వేదిస్తున్నాడంటూ ఫిర్యాదు
- మీజీ డిప్యూటీ సిఎం కెయి పేరుచెప్పి దగ్గరయ్యారు
- ఇలాంటివాళ్ళు టిడిపిలో ఉంటే ఆడోళ్ళ పరిస్థితి ఏమి
- చం ద్రబాబు, లోకేష్‌లను కూడా కలిసి వివరిస్తా
- పార్టీనుంచి సస్పెండ్ చేయాలని మహిళల డిమాండ్

**డోన్, నవంబరు 28, ప్రభాతవార్త :** విశాఖపట్నంకు చెందిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డోన్ నియోజకవర్గంనకు చెందిన తెలుగేదేశంపార్టీ రాష్ట్రనాఆయకులు చంద్రపల్లి వెంకటరమణాచారిపై డోన్ పోలీసులు సోమవారం కేసునమోదు చేయడంతోపాటు అరెస్ట్ చేసి జుడీషియల్ కస్టడీకి తీసుకున్నారు. మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి పిఏనని చెప్పి తనకు దగ్గరయ్యారని విశ్వబ్రాహ్మణులమని మనమంతా ఒకటేనని నమ్మబలికి తనతో జతకట్టారని అయితే గత ఆరునెలలుగా తనను మాసికంగా వేదిస్తూ అసభ్యంగా సోషియల్ మీడియాలో ఫోటోలు పెడ్తూ వేదిస్తున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఇలాంటివాళ్లు తెలుగుదేశంపార్టీలో ఒక్కరిని ఉపేక్షించినా ఎంతోమంది ఇలాంటివాళ్లు తయారైతే టిడిపిలోని మహిళలకు మనుగడే వుండదని పార్టీ బాద్యురాలిపైనే ఈవిదంగా ప్రవర్తిస్తే సామాన్య మహిళలపట్ల టిడిపి నేతలు ఎలా ప్రవర్తిస్తారోనన్న సందేహం ప్రజలకు కలుగుతుందని కావున పార్టీనుంచి ఆచారిని సస్పెండ్ చేయాలని కూడా తామా డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు రాష్ట్ర టిడిపి జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లనుకూడా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. వివరాల్లోకి వెల్తే.... విశాఖపట్నం కుచెందిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, అదే విశాఖపట్నంకు చెందిన దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎన్‌జిఓ శ్రీదేవి మరో నలుగురి మహిళలతో కలసి తనకు జరుగుతున్న వేదింపులపై నిలదీసేందుకు డోన్ పట్టణంలోని ఆచారి ఇంటివద్దకు వెల్లి ఇది పద్దతికాదని నిలదీయగా ఆయన నా ఇంటివద్దకే వచ్చి నన్ను నిలదీస్తారా అంటూ చేయిచేసుకుని దాడిచేసి




పోలీస్‌స్టేషన్‌ముందు మాట్లాడుతున్న విశాఖపట్నంకు చెందిన బాదితురాలైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

అసభ్యంగా ప్రవర్తించారని దీంతో అక్కడినుంచి తప్పించుకుని వైద్యశాలకు వెళ్లి డోన్ పోలీసు స్టేషన్‌కు వచ్చి జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎంతోమందిని మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి పేరుచెప్పి మోసం చేసారని అంతేగాకుండా ఈ విషయాన్ని ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌కు కూడా తెలియజేసామన్నారు. ఇలాంటివారిని ప్రోత్సహించవద్దని కోరామన్నారు. సిఐ మల్లికార్జున తన ఫిర్యాదును స్వీకరించి కేసునమోదు చేయడంతోపాటు వెంటనే స్పందించి ఆచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు బాదిత మహిళలు తెలిపారు. ఇలాంటివారివల్ల టిడిపిలో అభిమానంతో పనిచేయాలనుకునేవారికి అభద్రత ఏర్పడుతుందన్నారు.

## సమస్యలకు స్పందనే మార్గం

**– విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం**

**– జిల్లా ఎస్పీ కౌశల్‌సిద్దార్థ్**



స్పందనలో వినతులను స్వీకరిస్తు న్న దృశ్యం

కర్నూలు క్రైం, నవంబరు 28, ప్రభాతవార్తః జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి స్పందన కార్య క్రమంకు వచ్చిన ప్రజల సమస్యలను వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ స్పందన కార యక్రమానికి ఈరోజు 102 ఫిర్యాదులు వచ్చాయి. ట్రెజరీ పోస్టు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒకవ్యక్తి డబ్బులు తీసుకొని ఢిల్లీలో ట్రైనింగ్ ఉంటుందని చెప్పి నాకుటుంబాన్ని తీసుకెళ్లి మోసం చేశారని గువ్వల దొడ్డిగ్రామం ఎమ్మిగనూరుకు చెందిన శ్రీరామ్ శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. మాపెద్ద కుమారుడు మేం నివసిస్తున్న ఇంటిని జీవనాధారంగా ఉన్న పొలాలను, అక్రమించుకోవడానికి మమ్ములి న్న నానా బాధలకు గురిచేస్తున్నాడని ఎమ్మిగనూరు మండలం ఏనుగ బాల గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. కర్నూలు కృష్ణానగర్‌లోని మాఇంటిని అక్రమించుకొవడానికి కొందరు వ్యక్తులు నన్ను భయభ్రతులకు గురిచేస్తున్నారని కర్నూలుకు చెందిన వీరభద్రయ్య ఫిరా ్యదు చేశారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్టు వారు మా దగ్గర డబ్బులు తీసుకొని ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని చెప్పిమోసం చేశారని కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కర్నూలు జిల్లా ఛాంపిన్



ట్రోఫిని అందుకుంటున్న కరూ ్నలు జిల్లా జట్టు

**నంద్యాల హాస్పటల్ , నవంబరు 28, ప్రభాతవార్తః** రా ష్ట్రస్థాయి తైకా ్వండో పోటీల్లో కర్నూలు జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి ప్రధమ బహుమతి సాధించిందని, కురియోగి విభాగంలో ప్రకాశం జిల్లా ట్రోఫి విజేతగా గెలుపొందినట్లు జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా తైకా ్వండో ఛాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరిగా తలపడ్డాయి. 90 మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచి పథకాలు అందుకున్నారు. బహుమతి ప్రధానోత్స వంతో శాసన మండలి సభ్యురాలు కల్పలతారెడ్డి, నంద్యాల డిఎస్పీ మహేశ్వ ర్‌రెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి అతిధులుగా పాల్గొని విజేతలకు ట్రోఫిలు, వ్యక్తిగత విభాగాల్లో పథకాలు అందజేసి అభినందించారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహాజమని స్ఫూర్తిగా తీసుకోవా లన్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల నుంచి 800 మంది తైకా ్వండో పోటీల్లో పాల్గొన్నారు. సమావేశంలో చంద్రమౌళి, సర్ధా ్ర్, షాన్‌వాజ, ఫర్హాతుల్లా, మహాబూబ్‌బాషలతో పాటు తదతరులు పాల్గొన్నారు.

## వేలంపాట నిర్వహణ

**మద్దికెర,నవంబరు 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సోమవారం కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ తనిఖీ అధికారి వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో టెంకాయలు,తమలపాకుల విక్రయాల కొరకు అలాగే తలనీలాలు పోగు చేసుకొనుటకు హక్కుదారులకు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఏడాది రూ.21లక్షల91వేలు పలుకగా ఈ ఏడాది టెంకాయలు,తమలపాకుల విక్రయాల కొరకు,తలనీలాలు పోగు చేసుకొనుటకు హక్కుదారులు



పోటాపోటీగా వేలంపాటలో పాల్గొనడంతో రెండింటికి కలిపి ఈ ఏడాది రూ.25లక్షల17వేలు పోవడంతో ఆలయానికి రూ.3లక్షల26వేలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర,మాజీపాలక మండలి సభ్యులు జెఏ చంద్రయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెదిరింపుల రాజకీయాలు

# వైసీపీ నాయకులకు తగదు

**- చంద్రబాబును దూషించిన వ్యక్తులపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి**

**- మాజీ ఎమ్మెల్యే భూమా**



జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల, నవంబరు 28, ప్రభాతవార్తః** అనంతపురంలోని జాకీ కంపెని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బెదిరింపుల వల్లే పోయిందని వచ్చిన అరోపణలు వాస్తవమేకదా అని ఆయన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రిని దూషించడం తగదని వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. జాకీ కంపెనీ ప్రకాష్‌రెడ్డి బెదిరింపులతో రాష్ట్రం నుంచి వెళ్లిపోవడంతో టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్, ఈనాడు రామోజిరావును, ఎబిఎన్ రాధకృష్ణను, టివి-5 బిఆర్ నాయుడును, సిపిఐ రామకృష్ణను, బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజును పరిటాల కుటుంబ సభ్యులపై ఇష్టారాజ్యంగా అసభ్యపదజాలంతో చెప్పలేని బాషతో దూషించారని ఎదుటివారిని రెచ్చగొట్టెలా వ్యవహారిస్తు మాట్లాడడం తగదని రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాఉ ఇరువురిపై కేసు నమోదు చర్యలుతీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనా ్నరు.

## కస్తూరిబా పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**పత్తికొండ,నవంబరు 28,ప్రభాతవార్త :** పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి దివ్య న్యాయవిజ్ఞాన సదస్సు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా సోమవారం కస్తూరిబా పాఠశాలను సందర్శించడం జరిగింది. అక్కడ విద్యార్థినీల చదువుల గురించి మరియు వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి గల సదుపాయాలు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు ఎలాంటి లోటుపాట్లు రాకుండ చూసుకోవాల్సి న భాద్యత తమపై ఉందని కస్తూరిబా గాంధీ స్కూల్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది,లోక్ అదాలత్ క్లర్క్ రమాదేవి,ప్రసాదు తదితరులున్నారు.

## బోగస్ ఓటర్ల నమోదుకు సహరించిన

# అధికారులపై చట్టరీత్యాచర్యలు

**నంద్యాల విద్య, నవంబరు 28, ప్రభాతవార్తః** ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో బోగస్ ఓటర్లను తొలగించాలని, ఓటర్ల నమోదులో ప్రైవేట్ విదా ్యసంస్థల తరుపున పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగాయని అ క్రమంగా ఓటర్ల నమోదుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్టీయు, యూటిఎఫ్ జిల్లా నాయకులు అజాంబేగ్, వరప్రసాద్‌రావు, మౌలాలి, వెంకటేశ్వర్‌రెడ్డి, రా ష్ట్ర సహాద ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోగస్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల హాజరు రిజిష్టర్లు జీతాలకు సంబంధించిన పుస్తకాలపై చూడకుండానే జిల్లా విద్యాశాఖాధికారి సంతకాలుచేశారని అరోపించారు. బోగస్‌ఓటర్లను తొలగించి అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ధరా ్న చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీరప్ప, రామిరెడ్డి, రమణ, హరినాధ్‌రెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎస్సి కాలనీ సమీపంలో డంపు యార్డ్ పెట్టొద్దు




**కర్నూలు మున్సిపల్ నవంబరు 28, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో ఎస్సి కాలనీ సమీపంలో డంపు యార్డ్ పెట్టొద్దని గ్రామానికి చెందిన ఎస్సి లు హనుమంతు, ఇషాక్, సుంకన్న, బండారి బజారి, రాంబాబు, శ్రీనివాసులు, నాగన్న,నాగరాజు దుబ్బన్న తదితరులు సోమవారం కర్నూలు రూరల్ తహసీల్దార్ వెంకట్ నాయక్ కు విజ్ఞప్తి చేసారు.తాగునిరు పట్టుకునే ట్యాంక్ పక్కనే అధికారులు డంపు యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నించడం సరికాదన్నారు.ఎస్సిలు తాగునీరు తెచ్చుకునే చోట డంపు యర్డు పెడితే పెంట దిబ్బగా మారి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందన్నారు. అంతేగాక చనిపోయిన పందులు, కుక్కలు ఎద్దులు ఆవులు ఇలా అన్నీ జంతువుల కాలేబరాలు అక్కడే పడేసే వీలుందన్నారు. ఊర్లో ని చెత్త చెదారం అంతా ఈ డంపు యర్డు లోనే వేసేసి ఇక్కడే తగలబెట్టడుతారని దింతో పరిసరాలు కాలుష్యమై దుర్వాసనతో ఎస్సి కాలనీ స్లామ్ ఏరియా గా మారే ప్రమాదం ఉందన్నారు.కాబట్టి పర్ల రాస్తా లో చెరువు సమీపంలో ప్రభుత్వ భూమి ఉందని అక్కడ డంపు యార్డ్ ఏర్పాటు చేస్తే ఎస్సి లకు మేలు చేసినవారవుతారని అలాగే గ్రామస్తులు ఎవరికీ ఎలాంటి సమస్యలు ఉండవని వారు అధికారుల దృష్టికి విన్నవించుకున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆస్పరి,నవంబరు 28,ప్రభాతవార్త :** పేదల సంక్షేమం,గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ శంకరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్థానిక వైకాపా నాయకులు మంత్రి జయరాంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ తంగరడోన గ్రామానికి వివిధ పథకాలకు సంబంధించి రూ.18కోట్ల50 లక్షల అభివృద్ధి అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3సం॥ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. తాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సచివాలయానికి రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయని తంగరడోన గ్రామానికి రూ.15లక్షలు,మజార గ్రామమైన తురవగల్లుకు రూ.5లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆదోని రోడ్డు నుండి గ్రామంలోకి వచ్చే బిటి రోడ్డు మరమత్తులకు రూ.42లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికి నవరత్నాలు సంక్షేమ పథకాలను చేర్చడమే ముఖ్యమంత్రి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,ఆస్పరి,ఆలూరు వైకాపా కన్వీనర్లు పెద్దయ్య,వీరేష్,మాజీ కన్వీనర్ రామాంజనేయులు,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సీనియర్ పాత్రికేయులు వెంకన్న,సింగిల్‌విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్,సిఈఓ అశోక్,కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,మాజీ జడ్‌పిటిసి రాంభీమ్ నాయుడు,తిమ్మప్ప,ప్రకాష్,చిన్నహోతూరు సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి రాధాకృష్ణ,రంగన్న,రాజన్న,దస్తగిరి,మునిస్వామి,వెంకటేష్ ,రంగముని,తురవగల్లు నరసన్న,ఓబులేష్,ఎంపిడిఓ మల్లీశ్వరి,ఈఓఆర్‌డి సూర్య నరసింహరెడ్డి,ఆర్‌ఐ భీమేష్,ఏఓ మునెమ్మ,విఆర్‌ఓ రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి

## సిఎంని కలిసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,నవంబర్28,ప్రభాతవార్త :** అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)ని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూలబోకె అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండ నియోజకవర్గ పరిస్థితులను సిఎంకు ఎమ్మెల్యే శ్రీదేవి వివరించారు.హంద్రీనీవా లెఫ్ట్ కెనాల్ నుంచి తూము ఏర్పాటుచేస్తే నియోజకవర్గంలోని 15 గ్రామాల ప్రజలకు త్రాగునీరు,రైతులకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే సిఎంకు తెలిపారు.ఇందుకు మీ సహకారం అందించాలని ఆమె కోరగా సిఎం సానుకూలంగా స్పందించి నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళ ఎమ్మెల్యేగా శ్రమిస్తూ ప్రజలకు వివరిస్తుండడంపై ఆమెను సిఎం అభినందించారు.ప్రజలతో మమేకమై ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పోతే ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం



పట్టుబడిన మద్యంను ధ్వంసం చేయిస్తున్న పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులుతో ఎస్సై రామమోహన్‌రెడ్డి

**వెల్దుర్తి,నవంబర్28,ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 5 కేసులలో పట్టుబడిన 74.7లీటర్ల అక్రమ మద్యంను సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పట్టుబడిన అక్రమ మద్యం 524 టెట్రాప్యాకెట్లు,20 మాన్‌షన్ హౌస్,8బీర్,7 క్వార్టర్ బాటిళ్ల పంచాయతీదారుల సమక్షంలో ధ్వంసం చేశామన్నారు.అనుమతులు లేకుండా ఎవరైనా సరే మద్యంను అమ్మిన,సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట ఎస్సై రామమోహన్‌రెడ్డి,పోలీస్‌సిబ్బంది,గ్రామసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం... - వ్యక్తి మృతి



మృతిచెందిన దస్తగిరి

**ఓర్వకల్, నవంబర్28, ప్రభాతవార్త ;** ఓర్వకల్ మండలం హుసేనాపురం గ్రామం వద్ద సోమవారం ఆగి ఉన్న లారీని ఓ ద్విచక్రవాహనం ఢీకొనగా ఒకరు మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. బేతంచర్ల గ్రామానికి చెందిన దస్తగిరి కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. పనినిమిత్తం కర్నూలుకి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా హుసేనాపురం గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో దస్తగిరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య పర్వీన్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన కమాల్‌బాష

**బండిఆత్మకూరు, నవంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని పార్నపల్లె గ్రామంలో లారీ బైక్ ఢీకోనడంతో నంద్యాల నడిగడ్డకు చెంఇన యల్లావత్తుల కమాల్‌బాష (18) మృతిచెందాడు. వెలుగోడు నుంచి నంద్యాలకు బైక్‌పై వస్తున్న కలాం బాష అతిని స్నేహితుడు వినోద్ నంద్యాల నుంచి వెలుగోడు వైపు వరికోత యంత్రంతో వస్తున్న లారీ ఢీకొనడంతో కమాల్‌బాష వినోద్‌లకు త్రీవగాయాలు అయ్యాయి. స్థానికులు వారిని 108 వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కమాల్‌బాష మృతిచెందాడు. మృతుడు కరీమ్‌బాష ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున న్నట్లు ఎస్ఐ బాబు తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు

**పత్తికొండ,నవంబరు 28,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మండల అధ్యక్షులు నారాయణదాసు,వైసిపి నాయకులు అటికలగుండు బాబులు ఇతర వైసిపి కార్యకర్తలు విజయవాడలో సోమవారం కలిశారు.



సిఎం జగన్‌తో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,నాయకులు

### విద్యార్థినిలు చదువుపట్లే కాకుండా

# క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలి

### – ఒకనాడు వంటగదికే పరిమితమయిన మహిళ నేడు కీర్తిస్థాయిలో వెలుగొందుతుంది – ఎంపీ, ఎమ్మెల్సీ

**నంద్యాల హాస్పటల్, నవంబరు 28, ప్రభాతవార్త:** మారిన కాలానికి అనుగుణంగా నేటి విద్యార్థినిలే రేపటి సామ్రాజ్యధినేతలు కావాలని, మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగితే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమె ల్సీ ఇసాక్‌బాష, రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలల చైర్మన్ ప్రొఫెసర్ డా.రామకృషా ్ణరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం సౌత్‌జోన్ ఇంటర్‌కలిగేట్ షెటిల్‌బ్యాడ్మింటన్ ఫర్ ఉమెన్ యూనివర్శిటి 2022-23 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, జిల్లా బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులు వంశీల అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకళాశాల తరుపున నలుగురు విద్యార్థులు రెండవస్థానంలో ఉత్తీర్ణులు అయ్యారు. రాయలసీమ యూనివరి ్శటి స్థాయిలో జరిగిన ఈటోర్నమెంట్ పోటీలలో ఎన్ జాహ్నవి, ఎం అకాంక్ష, పి లహరి, సిహెచ్‌ఎస్‌ఆర్ ప్రణవిలు విజయం సాధించారు. ఈనలుగురు రాబోయే పోటీలలో యూపిలోని ఖేలో ఇండియాకు, జలంధర్‌లో అల్ ఇండియా యూనివర్శిటికి అర్హత సాధించినట్లు వారు తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుబట్టి పట్టడమే కాకుండా క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈవిద్యార్థులకు అర్థికపరంగా ముందుకు సాగేందుకు కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి హామి ఇచా ్చరు. అడపిల్లలు ఇలాంటి రంగంలో ముందుండాలని కోరారు. ఒకనాడు వంటగదికే పరిమితమయిన మహిళలు అర్థికంగా ముందుకు సాగితే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ప్రిని ్సపాల్ సబ్బయ్య, ప్రముఖ పాత్రికేయుడు జనార్ధన్‌రెడ్డ తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### బిసిలకు అన్యాయం చేసిన

# వైసిపి ప్రభుత్వం

### - టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ

**ఆదోని,నవంబరు 28,ప్రభాతవార్త :** బిసిలు అనుభవిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్‌లను 34శాతం నుండి 24శాతంకి కుదించి 16800మంది బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు దూరం చేసి రాజకీయంగా ఎదగకుండ,పదవులు అనుభవించకుండ అడ్డుకున్న నీచచరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ పేర్కొన్నారు. సామాజిక పరివర్తకుడు,సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మతో పాటు తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,మాజీ ఎంపిపి మురళీ,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,వి.ఎం గోపాల్‌లు బిసిల పట్ల జగన్ సర్కార్ అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా గుడిసె క్రిష్ణమ్మ మాట్లాడుతూ నామినేటెడ్ పదవులు,పనుల్లో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పుకోవడం తప్పితే జగన్‌రెడ్డి బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యం శూన్యమన్నారు. వెయ్యికి పైగా ప్రధానమైన నామినేటెడ్ పదవుల నియామకం జరిగితే అందులో బిసిల స్థానం 5శాతం కూడా లేదన్నారు. 24మంది ప్రభుత్వ సలహాదారుల్లో 18మంది జగన్‌రెడ్డి సొంత సామాజిక వర్గం ఉంటే బిసిలు ఒక్కరే ఉండడం విచారకరమన్నారు. 56బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్లు హడావుడి చేయడం తప్పితే మూడున్నరేళ్లలో కార్పొరేషన్ల ద్వార ఒక్క బిసికి కూడా రూపాయి రుణం ఇచ్చింది లేదు,స్వయం సంవృద్ది కొరకు పైసా ఖర్చుచేయకపోవడమే కాకుండ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రూ.30వేల కోట్ల బిసి కార్పొరేషన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లింపచేసి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. చంద్రబాబునాయుడు హయాంలోనే బిసిల అభివృద్ధి జరిగిందని,చట్టసభలలో బిసిల ప్రాధాన్యత గణనీయంగా పెరగడానికి టిడిపి కృషి చేసిందన్నారు. బిసిలను మరోసారి మోసం చేయడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబరు 8న విజయవాడలో బిసిల ఆత్మీయ సభ ఏర్పాటు చేసి బిసి డిక్లరేషన్ ప్రకటిస్తామనడం వట్టి బూటకమన్నారు. బిసిలు తెదేపా పార్టీ వైపే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,38వ వార్డు ఇంచార్జ్ విజయ్,కనే జగదీష్ తదితరులున్నారు.

## ఐఐఐటికి ఎంపికైన గ్రామీణ ప్రాంత విద్యార్థిని

### - అబ్దుల్ కలాం అశయాలను అమలుపరుస్తాం



**నంద్యాల విద్య, నవంబరు 28, ప్రభాతవార్త:** కష్టపడి ఇష్టపడి చదివే విద ్య జీవితకాలం గుర్తుంటుందని చిన్నప్పటి నుంచి కష్టంతో చదవడంతో ఐఐటిలో స్థానం సంపాదించిన సంటిగారి అమృత 1000 మందిలో ఒకరుగా ఎంపికయ్యారు. నూజివీడు ఐఐటి కేంద్రంలో ఇంటర్వ్యూలకు 1000 మంది విద్యార్థులు హాజరయ్యారు అందులో ఒకరుగా సెలెక్ట్ కావడం విశేషం. ఈసందర్భంగా ఐఐటికి ఎంపికైన అమృత మాట్లాడుతూ శాస్త్రవేత్తగా అనేక విజయాలు సాధించి ప్రపంచంలోనే కీర్తి కిరీటాలు తెచ్చిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అశయాలకనుగుణంగా కష్టపడి శాస్త్రవేత్తగా విజయం సాధించి రాష్ట్రానికి దేశానికి గర్వకారణమయ్యే రీతిలో కష్టపడి చదివి ఆస్థానాన్ని సంపాదించుకుంటానని పేర్కొన్నారు. ఐఐటికి ఎంపిక కావడంతో నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన అమృత ఈఏడాది 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు 566 మార్కులు సాధించి పట్టణంలో రెండవస్థానంలో నిలిచింది. తల్లిదండ్రులు సుధాకర్, ఇందిరమ్మ పైనిలు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కష్టపడి చదివే అలవాటు ఉండడంతో ఈ ఐఐటి ఎంపిక సాధ్యమయిందన్నారు. అదేస్ఫూర్తితో ఐఐటికి ఎంపిక కావడంతో ప్రజలు గ్రామ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టంతో చదివి విజయాన్ని సాధించాలని తోటి విద్యార్థులను కోరారు.

## బటన్ నొక్కితే రైతులకు అదాయం కాదు అయన పత్రికకే - మాజీ యంయల్ఏ బిసి



మాట్లాడుతున్న బిజి జనార్ధనరెడ్డి

**కోవెలకుంట్ల,నవంబరు 28,ప్రభాతవార్త :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు,ఇతరుల పేరున ప్రతి వారానికి ఒక సారి బటన్ నొక్కితే లబ్ది పొందేది రైతులు ఇతర వర్గాలు కాదందోయ్ అయన సాక్షి ప త్రికేనని మాజీ యంయల్ఏ బిసి జనార్ధనరెడ్డి అరోపించారు. సోమవారము కోవెలకుంట్ల పట ్టణంలోని తెలుగు దేశం పార్టి కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ప్రతి వారినికో లేక మూడు నాల్గు రోజులకు ఒక సారి నేరుగా మీ ఖాతాలోకి డబ్బులు జమ అంటు బటన్ నొక్కితే లాభపడేది మనము కాదండోయ్ అయన సొంత పత్రిక సాక్షికి కోట్లు అదాయం రావడానికే అంటు అరోపించారు.అలాగే రైతుల పేరుతో సోమవారము సున్నా వడ్డీ అంటు బటన్ నొక్కి అయన ప్రతికలో పతాక శీర్శికలో యాడ్ ప్రచురించారు. లబ్దిదారులకు ఇచ్చేది లక్షల్లో పత్రిక ప్రకటనకు కోట్లు ఇలా అందరినీ బురడీ కొట్టిస్తున్నాడని అరోపించారు. మన రాష్ట్రంలలో కోటి 50లక్షల మందికి సున్నా వడ్డీ రూపములో రాయితీ కల్పించాల్సి ఉండగా కేవలము 50లక్షల మందికి మాత్రమే సున్నా వడ్డీ వర్థింప చేశారని విమర్శించారు.అలాగే గత ప్రభుత్వం హాయాములో 2.50లక్షల వరకు రుణం ఉన్న వారికి సబ్సిడీ వర్తించేది కాని ఈయన లీల చూడండి కేవలము ఒక లక్ష ఉన్నావారికే సున్నావడ్డీ వర్థింప చేశారని చెప్పారు. అలాగే రైతు భరోసా పేరుతో నాడు రూ 13500అన్నాడు కాని నేడు అయన ఇస్తున్నది కేవలము 7500మాత్రమే కేంద్రము ఇచ్చే దానిని కూడా వారి అదీనములోకి తీసుకుంటున్నారని చెప్పారు. అలాగే మార్కెట్ యాడులో గతంలో రైతులెఉ రైతు బందు పథకము ఉండేది నేడు దానిని తీసి వేసి రైతులను నీలువునా మోసము చేస్తున్నాడాని అరోపించారు. నిత్యము రైతుల పక్షపాతము అనే చెప్పుకునే వీరు రైతుల ద్రోహులని అరోపించారు. అలాగే గతములో రైతులు బ్యాంకులో రెనివల్ చేసుకోవాలంటే వడ్డీ చేస్తే సరిపోయేది నేడు మొత ్తం చెల్లిస్తే అదికూడా తీసుకున్న తేది నుండి తిరిగి చెల్లించే రోజుకు ఒక్క రోజు అలశ్యము అయినా సున్నా వడ్డీ వర్థింపదని ఇదేనండి జగనన్న లీల ఇది ఎవరికి అర్థకావమదు లేదు. అలాగే గతంలో 10 ఎకరాలున్నా వారికి రాయితీ వర్థించేది నేడు 5 ఎకరాల లోపు మాత్రమే అన్నారు. రైతులు తీసుకున్న దానికి కేవలము 20శాతము మాత్రమే వర్థింప చేస్తున్నారని అరోపించారు. గతంలో వ్యవసాయానికి పనిముట్లు కాంట్రాక్టర్లు, చివరకు స్ప్రెయరు కూడా అందించేవారు కాని నేడు అవి ఏవీ కనిపించవు. చివరకు రైతులు నేడు అందించిన సున్నా వడ్డీలో కూడావైసిపి నాయకులు చెప్పినవారికి మాత్రమే రాయితీ వచ్చిందని అరోపించారు. అలాగే ఈ క్రాపింగ్ పేరుతో రైతులను నిలువునా మోసము చేస్తున్నారని చెప్పారు. ఈక్రాపింగ్ చేసుకోవడానికి నేటికి రైతులు అవగాహణ లేదు. అది లేని వారికి సున్నా లేదు. అరసున్నా కూడా రావడము లేదన్నారు.గతంలో ఎలాంటి ఈక్రాపింగ్‌లు లేకుండా అందరికి ఇచ్చేవారమని చెప్పారు.ఇప్పటికే నిబందన పేరుతో రైతులకు సున్నా వడ్డీ పథకము లేకుండా కోల్పోయివారికి వర్థిం చేయాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి బిజినవేములు వుశేని, పరమేశ్వరరెడ్డి, దనుంజయుడు,గడ్డంఅమరనాదరెడ్డి,వల్లంపాడు ఉపసర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి ఎగ్గోని విష్ణువర్ధనరెడ్డి, మండల పార్టి ఉపాధ్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి కంపమల్ల చిన్నసుబ్బారెడ్డి, శేఖరు,, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు న్యాయం చేయండి

### ప్రభుత్వ క్వాటర్స్ కేటాయించాలని స్పందనలో కలెక్టర్ వినతి

**కర్నూలు జిల్లా పరిషత్, జులై 25,ప్రభాతవార్త :** ప్రభుత్వ క్వాటర్సు ల్లో అనర్హులను తక్షణం ఖాళీ చేయించి అర్హులకు కేటాయించాలని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఉద్యోగ సంఘాల సమాఖ్య జిల్లా అదనపు కార్యదర్శి జి.శ్రీనివాసులుకోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అఖిల భారత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఉద్యోగుల సమాఖ్య (సేవాస్తంబ్) నాయకులు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావుకువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలోని బి.క్యాంపు నందు అక్రమంగానివాసం ఉంటున్న 105, 116 క్వాటర్స్‌ను పంచాయతీ రాజ్ శాఖ లో అర్హత కలిగిన ఉద్యోగులకు కేటాయించాలని ఏడు సార్లు స్పందనలో వినతి పత్రాలు అందజేస్తున్నా సంబంధిత అధికారులు ఖాళీ చేయించడం లేదన్నారు. వినతి పత్రం అందజేసిన ప్రతిసారీ కేటాయిస్తామని ఎండార్స్ చే సి ఇచ్చినా ఏ ఒక్క లేఖకు కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.కావున ఈ విషయంలో ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ రాజ్ (పిఆర్‌యు) ఉద్యోగులయిన జి.శ్రీనివాసులు, (పిఆర్ఐ) ఉద్యోగి అయినఎం. శ్రీనివాసులుకు కేటాయించాలని కోరారు.

## అణగారిణ వర్గాల అభ్యున్నతికి పూలే కృషి



మహాత్మజ్యోతిరావు పూలేకు పూలతో నివాళ్లు అర్పిసు ్తన్న ఎంపీ, ఎమ్మెల్సీ

**నంద్యాల క్రైం, నవంబరు 28, ప్రభాతవార్త:** సమాజంలోని అణగారిన అభ్యున్నతికి, విద్యాభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషిచేశారని గొప్ప సంఘసంస్కరణ కర్త మానవతావాది అని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్‌బాష నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మజ్యోతిరావు పూలే 131వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పద్మావతీ నగర్‌లో నాలుగుకూడళ్ళ మధ్యలో ఉన్న జ్యోతిరావూ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మహారాష్ట్రకు చెందిన వారు అంటరానితనం, కులనిర్మూలనకు వ్యతిరేకంగా, మహిళా ఉద్దరణకు కృషిచేసిన మహానీయుడు అన్నారు. పూలేవర్ణ వ్యవస్థను ఖండిస్తు త్రీరత్న గులాంగిరి 1972 సంవత ్సరంలో అనేక పత్రికలను నడిపారన్నారు. 1973లో దిగువ కులాలు సమాన హక్కులు పొందడానికి సత్యశోధన సమాజం స్థాపించారన్నారు. జ్యోతిరావు పూలేను ప్రభావితం చేసిన పుస్తకం రైట్స్‌అఫ్ ఉమెన్, జ్యోతిరావు పూలే జీవితం నుంచి సూ ్ఫర్తి పొందిన అమెరికా అధ్యక్షులు జార్జీ వాషింగ్‌టన్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జూపల్లె డా.రాకేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, దృశ్య కళల డైరెక్టరు సునీత అమృతరాజు, కౌన్సిలరు చంద్రశేఖర్, శ్రీరాములు, నాగరాజు, శ్రీరాములయ్య, డా.బాబురావు, వేణుగోపాల్‌నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అలూరు వైసిపి ఎన్నికల పరిశీలకుడుగా మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛము ఇస్తున్న మల్కిరెడ్డి

**కోవెలకుంట్ల,నవంబరు 28,ప్రభాత వార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ కొనసాగిన మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిని అలూరు వైసిపి ఎన్నికల పరిశీలకుడుగా నియమించారు.ఇటీవల వైసిపి పార్టి రానున్న ఎన్నికల దృశ్యము ప్రతి నియోజక వర్గానికి ఎన్నికల పరిశీలకులను నియమిస్తున్నది అందులో బాగంగా కర్నూలు జిల్లా అలూరు నియోజక వర్గానికి సంజామల మండలంనొస్సం గ్రామానికి చెందిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిని నియమించారు.దీనితో మల్కిరెడ్డి సియం జగన్‌కలిసి పుష్పగుచ్ఛము అందించారు.

## జాయింట్ కలెక్టరుగా నిశాంతి పదవి బాధ్యతలు



బాధ్యతలు స్వీకరిస్తున్న జేసి

**నంద్యాల విద్య, నవంబరు 28, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాకు నూతనంగా నియమితులైన జాయింట్ కలెక్టరు టి.నిశాంతి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి తన చాంబార్‌లో వేదపండితుల పూజా కార్యక్రమంలో పదవిబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిశాంతి మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు రెవవిన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ అదేశాల మేరకు ప్రజాసమస్యలు పరిష్కరిస్తామన్నారు. భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రాధాన్యత కార ్యక్రమాలకు ప్రత్యేకంగా కృషిచేస్తానన్నారు. అనంతరం కలెక్టరేట్ అవరణలో మొక్కలు నాటారు. లింగవివక్షతకు ముగింపు కార్యక్రమానికి గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి అవిష్కరించారు. జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, అర్డీఓ శ్రీనివాసులు, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, కలెక్టరేట్ అడి ్మనిస్ట్రేటివ్ అఫీసర్ శ్రీనివాసులు, స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి లీలావతి, రెవిన్యూ అసోసియేషన్ నాయకులు వివిధ మండలాల తహశీల్దార్‌లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు ఆమెకు అభినందనలు తెలిపారు.

## దొంగలు దొరికారు : ఎస్ఐ మల్లికార్జున



నింధితులను చూపుతున్న ఎస్ఐ మల్లికార్జున,సిబ్బంది

**చిప్పగిరి,నవంబరు 28,ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలో గత జూన్,జూలై నెలలో జరిగిన వరుస దొంగతనం కేసులో నింధితులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ మల్లికార్జున సోమవారం విలేకర్లకు తెలిపారు. జూన్ నెల 9న మండల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన భాస్కర్ ఇంటిలో జరిగిన చోరీలో రూ.63వేల నగదు,7గ్రాముల బంగారం మరియు జూలై నెలలో చిప్పగిరిలోని ఇండ్ల ఎర్రిస్వామి ఇంట్లో రూ.52వేల నగదు,6గ్రాముల బంగారం,రెండు చోరీలలో పాల్గొన్న నింధితులు సంగాల గ్రామానికి చెందిన వడ్డే శ్రీశైలం,ఉరవకొండ నియోజకవర్గం సెక్షన్‌పల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్‌లను సోమవారం నేమకల్లు క్రాస్ రోడ్డులో అరెస్టు చేసి వారి వద్ద నుండి డబ్బు,బంగారాన్ని రికవరీ చేసి నింధితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి పంపుతామన్నారు. ఈ దొంగతనానికి పాల్పడిన ముద్దాయిలిద్దరు క్రికెట్ బెట్టింగ్,జూదాలకు అలవాటు పడి జల్సాల కోసం ఈ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి దొంగలించిన నగదును బంగారును,రికవరీ చేయించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనం చట్టవ్యతిరేక కార్యకలాపాలపై గట్టి పోలీసు నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. దొంగతనం కేసు చేధించిన ఎస్ఐ మల్లికార్జునను మరియు పోలీస్ సిబ్బందిని మండల ప్రజలు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రామకృష్ణుడు

**గడివేముల, నవంబర్28, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను సోమవారం నాడు ఎంఈఓ జి.రామకృష్ణుడు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ రూబీనకి సూచించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మరింత పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో నూతన మెనూను ఆవిష్కరించారని, నూతన మెనూ ప్రకారం నాణ్యమైన మరియు రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి సూచించారు. అలాగే ఎంఈఓ కార్యాలయంలో జరిగిన హెచ్ఎంల సమావేశంలో ఎంఈఓ మాట్లాడారు. నాడు నేడు పనుల్లో పురోగతి ఉండాలని, అలాగే విద్యార్థులకు అందించిన జగనన్న విద్యా కానుక కిట్ల యొక్క బయోమెట్రిక్ అథెంటికేషన్ మంగళవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి ; ఎమ్మెల్యే

**పాణ్యం, నవంబర్28, ప్రభాతవార్త ;** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంలకేంద్రంలోని మేకల బండ సమీపంలో గల జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి ఇంటిని సహకారం చేయడానికి ఏర్పాటు చేస్తున్నటువంటి జగనన్న ఇళ్ల కాలనీల్లో లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు అయిన నీటి సౌకర్యం, రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అరులైన ప్రతిఒక్క లబ్ధిదారుడు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాల డ్రిల్లింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దస్తగిరి, కో-ఆప్షన్‌మెంబర్ జాకీర్, హౌసింగ్ ఏఈ నాగశేఖర్, పంచాతయీ కార్యదర్శి అనురాధ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాబుసానిరెడ్డి, హౌసింగ్ అధికారులు, వైసీపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి, చందమామ బాబు, రాజా, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జగనన్న కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి